క్లుప్తంగా

గ్రంథాలయంలో దసరా శిబిరం



శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

నరసాపురం: పుస్తకాలు చదవడాన్ని ఓ మంచి అలవాటుగా చేసుకోవాలని వైఎన్ కళాశాల గాంధీ అధ్యయన కేంద్రం డైరెక్టర్ బీవీ సుబ్బారావు సూచించారు. పట్టణంలోని గ్రేడ్-1శాఖా గ్రంథాలయంలో దసరా సెలవుల సందర్భంగా పాఠశాలల విద్యార్థులకు నిర్వహిస్తున్న శిక్షణ శిబిరం ఉత్సాహంగా సాగుతుంది. శిక్షణ కార్యక్రమంలో భాగంగా గురువారం పుస్తకాలు చదవడం–మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న బీవీ సుబ్బారావు, గాంధీజీ ఆశయాలు, సిద్ధాంతాలపై వివరించారు. పుస్తకాలు బాగా చదవాలని, గాంధీజీ జీవిత చరిత్ర తెలుసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పిల్లలతో కథల పుస్తకాలు చదివించారు. లైబ్రేరియన్ కేజేఎల్ఎల్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

మాలధారులకు భిక్ష ఏర్పాటు



శివాలయంలో భిక్ష చేస్తున్న అయ్యప్పభక్తులు, భవానీలు

పోడూరు: పెనుమదం శివాలయంలో గురువారం అయ్యప్ప, భవానీ మాలధారులకు గ్రామ ఉపసర్పంచ్, వైఎస్సార్ సీపీ నాయకుడు పితాని సత్యనారాయణ(చిన్న) ఆధ్వర్యంలో భిక్ష ఏర్పాటు చేశారు. గ్రామానికి చెందిన దాదాపు 120 మంది అయ్యప్ప దీక్ష, 30 మంది భవానీ దీక్ష చేస్తున్నారు. గురుస్వామి అయిన ఉప సర్పంచ్ చిన్న అయ్యప్పదీక్ష చేస్తున్నారు. ఆయన ఆధ్వర్యంలో స్వాములందరికీ భిక్ష ఏర్పాటు చేసి అయ్యప్ప స్వాములకు, భవానీలకు స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా చిన్న మాట్లాడుతూ ప్రతీఏటా గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు అయ్యప్పదీక్ష, భవానీ దీక్ష చేపట్టడం సంప్రదాయంగా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు పితాని వెంకటకృష్ణ, జక్కంశెట్టి నాగరాజు, అనసూరి రాంబాబు, ముచ్చర్ల రాము, ఎర్రవరపు సుబ్రహ్మణ్యం, చింతపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గొంతేలమ్మ గ్రామోత్సవం



వడలిలో గొంతేలమ్మ గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

పెనుగొండ: మండలంలోని వడలిలో గొంతేలమ్మ గ్రామోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. గురువారం సంస్కృతీ సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా ఉత్సవం నిర్వహించారు. నెలపొడుపు రోజున అమ్మవారి మట్టి ప్రతిమను ప్రతిష్ఠించి ఏడు రోజుల పాటు పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఏడో రోజు గురువారం ఉదయం నుంచి అమ్మవారి ప్రతిమను నెత్తిన పెట్టుకొని, అమ్మవారి నృత్య రూపకం, బాణసంచా కాల్పుతో గ్రామోత్సవం నిర్వహించి, చెరువులో నిమజ్జనం చేశారు.

పారదర్శకంగా విద్యుత్ సమస్యల పరిష్కారం



మాట్లాడుతున్న ఏడీఏ ఎల్వీ శ్రీనివాసరావు

ఆకివీడు: విద్యుత్ బిల్లుల్లో సమస్యల పరిష్కారానికి వినియోగదారుల ముంగిటే పరిష్కార వేదికను ఏర్పాటు చేసినట్లు ఏడీఏ ఎల్వీ శ్రీనివాసరావు చెప్పారు. స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. విశ్రాంతి న్యాయమూర్తి, సీజీఆర్ఎఫ్ చైర్మన్ బి.సత్యనారాయణ సమక్షంలో వినియోగదారులు తమ సమస్యలను తెలియజేయవచ్చునని చెప్పారు. లోఓల్టేజ్ సమస్యతో పడుతున్న ఇబ్బందులపై కూడా సమావేశంలో ఫిర్యాదు చేయవచ్చునన్నారు. విద్యుత్ బిల్లుల లోపాలతో ఆర్థిక భారం ఏర్పడుతుందని తెలియజేసిన వినియోగదారుల బిల్లుల్ని క్షుణ్ణంగా పరిశీలించి, స్థానిక విద్యుత్ సిబ్బందితో చర్చించి లోపాల్ని సరిజేసి, వినియోగదారులకు, సంస్థ ప్రతినిధులకు తెలియజేస్తామన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యుత్ వినియోగం తదితర అంశాలపై అవగాహన కల్పించేందుకు మండలంలోని దుంపగడప వీవీ గిరి ప్రభుత్వ కళాశాలలో సదస్సును శుక్రవారం ఉదయం 10 గంటలకు ఏర్పాటు చేసినట్లు రూరల్ ఏఈ ప్రసాదరాజు చెప్పారు.

ఉత్సాహంగా జగనన్న ఆరోగ్య సురక్ష

నరసాపురం రూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాల ద్వారా పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. నరసాపురం మండలం మల్లవరం గ్రామ సచివాలయం వద్ద గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజలకోసం నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తొలుత రూ.5 లక్షలతో అభివృద్ధి చేసిన ఫిల్టర్‌బెడ్‌ను చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు ప్రాంభించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు గొట్టుముక్కల సుజాత, సంధి సుజాత, ఎంపీటీసీ సభ్యురాలు ఇంజేటి మేరీ రత్నం, గునుపూడి వెంకట్, ప్రజా ప్రతినిధులు మైలాబత్తుల శ్రీను, చినమిల్లి చందు, ఏలూరు సతీష్‌బాబు, పులఖండం మాధవరావు, మేడిద ప్రభాకర్, ఏలూరు కృష్ణాజి, నల్లిమిల్లి రాజారత్నం, పులఖండం రామకృష్ణ పాల్గొన్నారు.

మొగల్తూరులో..

మండలంలోని ముత్యాలపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల వద్ద గురువారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రసాదరాజు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అర్హులైన ప్రజలందరికీ వైద్యాన్ని ఉచితంగా అందించేందుకు ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తొలుత బందన వారి మెరకలో రూ.25 లక్షల సీఎండీఎస్ నిధులతో నిర్మించిన ఓహెచ్‌ఆర్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం రూ30లక్షలతో నిర్మించనున్న అంతర్గత రహదారుల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఆయా కార్యక్రమాల్లో జెడ్పీటీసీ సభ్యుడు తిరుమాని బాబ్జి, వైస్ ఎంపీపీలు కైల సుబ్బారావు, కవురు సీతామహాలక్ష్మి, సర్పంచ్ కొపనాతి పల్లయ్య, ఎంపీటీసీ సభ్యుడు తిరుమాని స్వామివారు, వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ బందన పూర్ణచంద్రరావు, జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులు అంద్రాజు చల్లారావు, నాయకులు రేవు రాంబాబు, బర్రె స్వామి, కొపనాతి స్వామివారు, బొక్కా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



నరసాపురం రూరల్: మల్లవరంలో ఆరోగ్య సురక్ష శిబిరంలో మాట్లాడుతున్న చీఫ్ విప్ ప్రసాదరాజు

ఆరోగ్య సురక్ష శిబిరాలను వినియోగించుకోవాలి

పాలకొల్లు అర్బన్: గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. మండలంలోని సగంచెరువు సచివాలయ ఆవరణలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. మెడికల్ ఆఫీసర్లు డాక్టర్లు కేవైఎస్ వర్మ,, సత్యసౌజన్య, కిషోర్, రేణుక తదితరులు 525 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. వీరిలో ఐదుగురిని ఆరోగ్యశ్రీలో శస్త్ర చికిత్సలు చేయడానికి సిఫార్సు చేశారు. 125 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. వీరిలో 15 మందికి కంటి శస్త్ర చికిత్సలు చేయడానికి చర్యలు తీసుకున్నారు. 70 మందికి కళ్ల జోళ్లు అందించడానికి చర్యలు తీసుకున్నారు. సగంచెరువు, గోరింటాడ సర్పంచ్‌లు కడలి నాగమణి, మండెల పావని, ఉపసర్పంచ్‌లు శీలం సత్యనారాయణ, దేనబోయిన అయ్యప్ప, నాయకులు కోళ్ల వెంకట దుర్గారావు, పార్శి రాజబాబు, పడవల సునీల్‌బాబు, కుంచిలపల్లి వినిస్టన్‌బాబు, పెదపాటి పెద్దిరాజు, ఎం.మైఖేల్‌రాజు పాల్గొన్నారు.



పాలకొల్లు అర్బన్ సగంచెరువులో శిబిరాన్ని ప్రారంభిస్తున్న గుడాల శ్రీహరి గోపాలరావు

పాలకొల్లు పట్టణంలో...

పట్టణంలో శ్రీ సుభాష్ చంద్రబోస్ మునిసిపల్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) సందర్శించారు. మెడికల్ ఆఫీసర్ డా.చంద్రశేఖర్, డా.నవ్యజీవన్, డా.జయదుర్గ 550 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. దెందులూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ పరిశీలకుడు యడ్ల తాతాజీ, వార్డు ఇన్‌చార్జ్ రావి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



పెనుగొండ: వడలిలో జగనన్న ఆరోగ్య సురక్షలో మందులు అందిస్తున్న రుడా చైర్‌పర్సన్ షర్మిలారెడ్డి

కొమ్ముచిక్కాలలో..

పోడూరు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పేద ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని వైఎస్సార్‌సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల గోపి పిలుపునిచ్చారు. కొమ్ముచిక్కాల గ్రామంలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలోని పేద కుటుంబాల్లో వెలుగులు నింపి ఉజ్వల భవిష్యత్తును అందించడమే సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు, ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్, ఎంపీడీఓ డి.సుహాసిని, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెదపాటి పెద్దిరాజు, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి కొండేటి రవి, గ్రామ కమిటీ అధ్యక్షుడు నాగరాజు బాలాజీవర్మ, గుంటూరి చంటిరాజు, వీరవల్లి దుర్గారావు పాల్గొన్నారు.

పేదలకు వరం జగనన్న ఆరోగ్య సురక్ష

పెనుగొండ: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ మోహన్‌రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష పేదల పాలిట వరమని రుడా చైర్‌పర్సన్, ఆచంట నియోజకవర్గ పరిశీలకురాలు మేడపాటి షర్మిలారెడ్డి అన్నారు. గురువారం పెనుగొండ మండలం వడలిలో జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహించి, వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడంతో పాటు, ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్‌తో పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ కాసాని విజయలక్ష్మి పెద్దిరాజు, సొసైటీ అధ్యక్షుడు రంభ సూర్యనారాయణ, ఎంపీటీసీ చిటికెన దుర్గాభవానీ బాబీ, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దంపనబోయిన బాబూరావు, పార్టీ అధ్యక్షుడు బండారు ప్రసాద్, పార్టీ నాయకులు మేకా సింహాద్రి అప్పన్న, మద్దు శ్రీను పాల్గొన్నారు.

పొలమూరులో

పెనుమంట్ర: ప్రజలకు వైద్యపరంగా ఒక్క రూపాయి కూడా ఖర్చు లేకుండా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నారని నియోజకవర్గ పరిశీలకురాలు, రుడా చైర్‌పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డి అన్నారు. గురువారం పొలమూరు హైస్కూల్ ఆవరణలో సచివాలయం–1లో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ కాకర రాజేశ్వరరావు, ఎంపీపీ కర్రి వెంకటనారాయణ రెడ్డి (వాసు రెడ్డి), జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీ సుభాషిణి, నాయకులు కలిదిండి దినేష్ రాజు, పెన్మెట్స నరసింహమూర్తి, వడ్లమూడి ప్రదీప్ కుమార్, కొలుకులూరి సతీష్ పాల్గొన్నారు.

గ్రామాల్లో దసరా సందడి

నరసాపురం: పట్టణంలో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. గురువారం అన్ని మండపాలు, అమ్మవార్ల ఆలయాల వద్ద ప్రత్యేక కుంకుమపూజలు నిర్వహించారు. పండ్ల మార్కెట్ వద్ద జరుగుతున్న ఉత్సవాల్లో అమ్మవారిని శ్రీస్కందమాతాదేవిగా అలంకరించారు. గోల్డ్ మార్కెట్ వద్ద స్వర్ణకారులసంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో అమ్మవారిని వెండి వస్తువులతో అలంకరించారు. గడ్డిబజార్ కనకదుర్గ ఆలయంలో, రాయిపేట వుంతలోముసలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

పెనుగొండలో..

పెనుగొండ: శరన్నవరాత్రి మహోత్సవాలు సందర్భంగా గురువారం పెనుగొండ, ఆచంట మండలాల్లో అమ్మవార్లు గాయత్రీ దేవిగా దర్శనం ఇచ్చారు. ఉదయం నుంచి పూజలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం అమ్మవార్లను గాయత్రీ దేవిగా అలంకరించారు. పెనుగొండ నగరేశ్వర మహిషాసురమర్దనీ వాసవీ కన్యకపరమేశ్వరి ఆలయంలో మూల విరాట్ వాసవీ మాతను, మహిషాసురమర్దనీ అమ్మవారిని, అఖిల భారత శ్రీవాసవీ పెనుగొండ ట్రస్ట్ ఆధ్వర్యంలోని వాసవీ శాంతి థాంలోని మరకత శిల వాసవీ మాతను గాయత్రీ దేవిగా అలంకరించి పూజలు నిర్వహించారు.

మందాలమ్మకు చలివిడి పానకాల కావిడి

పెనుగొండ: వడలి గ్రామ దేవత మందాలమ్మ అమ్మవారికి భవానీ దీక్షా పీఠం ఆధ్వర్యంలో చలివిడి పానకాల కావిడిలు సమర్పించారు. గురువారం గురుభవానీ చిన్నా భవానీ సారథ్యంలో ఉదయం నుంచి పీఠంలో అమ్మవారికి పూజలు, అభిషేకంలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం చలివిడి పానకాల కావిడిలతో గ్రామోత్సవం నిర్వహించి, మందాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కుబడులు తీర్చుకున్నారు. పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పాలకొల్లులో..

పాలకొల్లు సెంట్రల్: పంచారామక్షేత్రం శ్రీ క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయంలో దేవి శరన్నవరాత్రులు పురస్కరించుకుని అమ్మవారిని మహాచండిదేవిగా అలంకరణ చేశారు. గురువారం రాత్రి అమ్మవారి అలంకరణను తిలకించడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని అమ్మవార్లను దర్శించుకున్నారు. స్థానిక వాసవి ఆర్యవైశ్య కల్యాణమండపంలో అమ్మవారిని శ్రీ వైష్ణవి దేవిగా అలంకరించారు. స్థానిక యడ్ల బజారు సెంటర్‌లో శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో భక్తులు అమ్మవారికి కుంకుమ పూజలు చేశారు.

పెనుమంట్రలో..

పెనుమంట్ర: మండలంలోని నత్తారామేశ్వరం గ్రామంలోని శ్రీ విజయదుర్గ అమ్మవారి ఆలయంలో గురు భవాని భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో అమ్మవారికి కుంకుమార్చనలు బోనాల సమర్పణ కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారిని లలితా దేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెనుమంట్ర గ్రామంలో శ్రీ కనక దుర్గమ్మ వారికి వేద పండితులు చిట్టా రవి ఆధ్వర్యంలో కుంకుమార్చనలు చేశారు. ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ తగనంపూడి సాయి నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతిరోజు దాతల సహకారంతో ప్రసాద వితరణ చేస్తున్నారు

నరసాపురం మండలంలో..

నరసాపురంరూరల్: దేవీనవరాత్రుల సందర్భంగా ఆలయాలు గత ఐదు రోజులుగా కొత్త శోభను సంతరించుకున్నాయి. కాపులకొడప గ్రామంలో గురువారం అమ్మవారిని రాజరాజేశ్వరిగా అలంకరించారు. ఎల్బీచర్ల గ్రామంలోని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తూర్పుతాళ్లు సెంటర్‌లో ఏర్పాటు చేసిన అమ్మవారి ఆలయం వద్ద పలువురు దంపతులు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కొప్పర్రు, లిఖితపూడి, తూర్పుతాళ్లు,లక్ష్మణేశ్వరం, సారవ తదితర గ్రామాల్లోని ఆలయాలతో పాటు పలు కూడళ్లలో అమ్మవారి విగ్రహాలను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



నరసాపురం: స్టీమర్‌రోడ్డులో అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు



నరసాపురం రూరల్: కాపులకొడపలో పూజలు అందుకుంటున్న కనకదుర్గమ్మ



పెనుగొండ: వడలిలో మందాలమ్మకు చలివిడి పానకాల కావిడిని తీసుకువెళ్తున్న భవానీ మాలధారులు



పెనుమంట్ర: నత్తారామేశ్వరంలో లలితా దేవి అలంకరణలో విజయ దుర్గమ్మ



పెనుగొండ: గాయత్రీదేవిగా మహిషాసురమర్దని



పెనుగొండ: వాసవీ శాంతిథాంలో గాయత్రీదేవిగా మరకత శిల వాసవీ మాత

27న నరసాపురంలో వైఎస్సార్ సీపీ బస్సు యాత్ర



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం: నియోజకవర్గంలో ఈ నెల 27న వైఎస్సార్ సీపీ బస్సు యాత్ర ఉంటుందని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు చెప్పారు. కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేయడానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. గురువారం సాయంత్రం పార్టీ కార్యాలయంలో ముదునూరి బస్సు యాత్ర, వచ్చే నెలలో ప్రారంభంకానున్న వై ఏపీ నీడ్స్ జగన్? కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. పార్టీ స్థానిక సంస్థల ప్రతినిధులు, వలంటీర్లు , గృహసారథులు, వివిధ హోదాల్లో ఉన్న పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముదునూరి మాట్లాడుతూ మరికొన్ని నెలల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పార్టీశ్రేణులు రెట్టించిన ఉత్సాహంతో ప్రజల్లోకి వెళ్లాలని సూచించారు. ఈ నెల 27న జరగనున్న బస్సుయాత్ర విజయవతంతం చేయాలని చెప్పారు. ఇక నవంబర్ 1 నుంచి వై ఏపీ నీడ్స్ జగన్? పేరుతో ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు చేపట్టనున్న కార్యక్రమం ద్వారా ఎన్నికలకు సమాయాత్తం కావాలని చెప్పారు. సమావేశంలో ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెండ్ర వీరన్న, ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, జెడ్పీటీసీ సభ్యులు బొక్కా రాధాకృష్ణ, పోలిశెట్టి గోపీనాథ్, తిరుమాని నాగరాజు, తిరుమాని కృష్ణంరాజు, మత్స్యకార సొసైటీల సంఘం జిల్లా అధ్యక్షుడు అంద్రాజు చల్లారావు, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు దొంగ మురళీకృష్ణ, ఒడుగు జనార్దన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

దసరా విజయీభావ శోభాయాత్ర శుభపరిణామం

భీమవరం(ప్రకాశం చౌక్): అన్ని వర్గాలకు విజయం చేకూరాలని, దసరా వేడుకల్లో విజయీభావ శోభాయాత్ర నిర్వహించడం అభినందనీయమని ఆర్టీసీ బస్టాండ్ సీఐ ఆంజనేయులు అన్నారు. శ్రీ విజ్ఞాన వేదిక ఆధ్వర్యాన నిర్వహిస్తున్న దసరా విజయీభావ శోభాయాత్ర ఆటో యూనియన్ నాయకులు, డ్రైవర్లతో నిర్వహించారు. నిర్వాహకుడు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ప్రతి వ్యక్తి దైనందిన జీవితంలో సమాజం కోసం ఆధ్యాత్మిక భావంతో మెలగాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు కడలి హరిబాబు, పంపన గోపి, వాసు తదితరులు పాల్గొన్నారు.

ఏఐసీయూఈఎఫ్ జోనల్ సెక్రటరీగా జహీర్ అహ్మద్



ఎం.జహీర్ అహ్మద్

సాక్షి, భీమవరం: భీమవరం డీఎన్నార్ కళాశాల సూపరింటెండెంట్ ఎం.జహీర్ అహ్మద్ ఆల్ ఇండియా కాలేజ్, యూనివర్సిటీ ఎంప్లాయిస్ ఫెడరేషన్(ఏఐసీయూఈఎఫ్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ జోనల్ సెక్రటరీగా నియమితులయ్యారు. గతంలో ఈయన ఆంధ్రప్రదేశ్ ఎయిడెడ్ కాలేజెస్ నాన్ టీచింగ్ స్టాఫ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షునిగా పనిచేశారు. రాష్ట్రశాఖ జోనల్ సెక్రటరీగా నియమితులైన జహీర్ అహ్మద్‌కు కళాశాల పాలకవర్గం, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందనలు తెలిపారు.

రామగుండం పార్కు పనుల పరిశీలన



రామగుండం పార్కును పరిశీలిస్తున్న గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)

పాలకొల్లు అర్బన్: పట్టణంలో అసంపూర్తిగా నిలిచిపోయిన రామగుండం పార్కు పనులను సత్వరమే పూర్తి చేసి పది రోజుల్లో ప్రారంభిస్తామని వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)చెప్పారు. రామగుండం పార్కును వైఎస్సార్ సీపీ నాయకులతో కలసి గురువారం ఆయన పరిశీలించారు. పచ్చదనం పెంపునకు చర్యలు తీసుకోవాలని, విశ్రాంతి గదిలో ఏసీలు సత్వరమే ఏర్పాటు చేయాలని ఆయన మున్సిపల్ అధికారులకు సూచించారు. వినోదాన్ని కలిగించే బొమ్మలను పరిశీలించారు. విరిగిన బొమ్మల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం 18వ వార్డులో నిర్మాణంలో ఉన్న వాటర్ ట్యాంకును ఆయన పరిశీలించారు. ఆయన వెంట దెందులూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ పరిశీలకులు యడ్ల తాతాజీ, పోడూరు జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరు పెద్దిరాజు తదితరులు ఉన్నారు.

గోపిని సన్మానించిన బీసీ నాయకులు

యలమంచిలి: పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)ను బీసీ సంఘ నాయకులు గురువారం కలగంపూడిలో ఘనంగా సన్మానించారు. గోపి నాయకత్వంలో నియోజకవర్గంలో ప్రజలందరికీ న్యాయం జరగాలని వారంతా అభిలషించారు. సన్మానం చేసిన వారిలో జక్కంశెట్టి సుభాష్ చంద్రబోస్, గుబ్బల రామకృష్ణ, కవురు గోపి, కల్యాణం గంగాధరరావు, కొప్పాడి శ్రీనుబాబు, కుక్కల బాలచంద్రన్, బండి శ్రీను, పితాని శ్రీను, మోకా ప్రేమ్‌చంద్, పొన్నమండ ముత్యాలరావు, పొన్నమండ నాగరాజు, శీలం వీరబాబు, అనిశెట్టి ధర్మారావు, పెచ్చెట్టి రాంబాబు, కొల్లాటి పెద్దిరాజు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

పాలకొల్లు సెంట్రల్: పాలకొల్లు ఇండోర్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల నిమిత్తం శుక్రవారం పట్టణంలో విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నట్లు నరసాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.సురేష్ కుమార్ గురువారం విలేకరులకు తెలిపారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకూ విద్యుత్ నిలుపుదల చేయనున్నారు. పట్టణంలో రామారావుపేట, చింతలపేట, బిఆర్ఎంవి స్కూల్ ప్రాంతం, కెనాల్ రోడ్, మావుళ్లమ్మపేట, శ్రీరాంపేట, బ్రాడీపేట, నాగరాజు పేట, వడలివానిపేట ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని కోరారు.

ఆకర్షణీయంగా స్వయం సహాయక సంఘాల స్టాల్స్

తణుకు అర్బన్: స్వయం సహాయక సంఘ సభ్యుల చేతివృత్తుల సామాగ్రి ఆకర్షణగా ఉన్నాయని మునిసిపల్ కమిషనర్ కేటీ సుధాకర్ అన్నారు. తణుకు రాష్ట్రపతి రోడ్డులోని కోర్టు ప్రహరీ వద్ద తణుకు మెప్మా ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘ సభ్యులు తయారు చేసిన వివిధ రకాల చేతివృత్తుల సామాగ్రికి సంబంధించిన స్టాల్స్‌ను గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతి వృత్తులను ఎంతో ఆదరిస్తున్నారని, డ్వాక్రా సంఘాల మహిళలు ప్రభుత్వం ద్వారా వివిధ రుణాలు తీసుకుని తయారు చేస్తున్న సామగ్రి, గృహోపకరణాలు, దుస్తులు ఎంతో సుందరంగా ఉంటున్నాయన్నారు. సామాగ్రి విక్రయాలతో మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారని, ప్రజలు కూడా వీటిని విరివిగా కొనుగోలు చేస్తున్నారని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా డ్వాక్రా మహిళలు దుస్తులు, చీరలు, మొక్కల కుండీలతో మొక్కలు, పాదరక్షలతో పాటు ఆహా క్యాంటీన్‌ను ఈ ప్రాంతంలో ఏర్పాటు చేశారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
నరసాపురం డివిజన్
9010223729 (ఆచంట)
9010201609 (నరసాపురం)
9505507552 (పాలకొల్లు)
Office mail : tpgadvt@gmail.com